క్లుప్తంగా

వీసీలను నియమించాలి



తెయూ(డిచ్‌పల్లి): రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలకు రెగ్యులర్ వీసీలను నియమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విగ్నేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం తెయూ క్యాంపస్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వారు సంతకాల సేకరణ చేపట్టారు. విగ్నేష్ మాట్లాడుతూ.. యూనివర్సిటీలకు రెగ్యులర్ వీసీలు లేకపోవడంతో వర్సిటీలఅభివృద్ధి కుంటుపడిందన్నారు. ప్రభుత్వం స్పందించి వీసీలను నియమించి, వర్సిటీల అభివృద్ధికి నిధులు కేటాయించాలన్నారు. శివ, చరణ్, వినీత్, చక్రి, దినేష్ ఉన్నారు.

కోదండరామ్‌ను కలిసిన రెవెన్యూ ఉద్యోగులు



నిజామాబాద్‌అర్బన్: హైదరాబాద్‌లో శుక్రవారం ప్రొఫెసర్ కోదండరామ్ ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేశారు. ఈసందర్భంగా ఆయనను జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. సంఘ ప్రతినిధులు రమన్‌రెడ్డి, ప్రశాంత్, నరేష్, దత్తాద్రి, వినోద్, శ్రీనివాస్, సంతోష్ ఉన్నారు.

సమస్యలను పరిష్కరించండి



సిరికొండ: మండల కేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వీడీసీ సభ్యులు కోరారు. ఈమేరకు వారు శుక్రవారం రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్‌ను కలిసి, సమస్యలను విన్నవించారు. అనంతరం సభ్యులు ఆయనను సన్మానించారు. వీడీసీ చైర్మన్ జలంధర్, వినోద్, రాజలింగం, రామలింగం, రాజేశ్వర్, రాజగంగారం, లక్ష్మీనర్సయ్య, ఒడ్డెన్న పాల్గొన్నారు.

'కేంద్రం' విధానాలు మారాలి



నిజామాబాద్‌నాగారం: పెన్షనర్ల పట్ల కేంద్ర ప్రభుత్వ విధానాలు మారాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నెలకు రూ.9000 పెన్షన్ చెల్లించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్- రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నాయకులు కోరారు. ఈమేరకు వారు శుక్రవారం దేశవ్యాప్త సమ్మెకు మద్దతు ప్రకటించారు. జిల్లా అధ్యక్షులు రామ్మోహన్, మదన్ మోహన్, సిర్ప హనుమాండ్లు, అందె సాయిలు, భోజారావు, లావు వీరయ్య, రాధాకృష్ణ, గంగాధర్, లక్ష్మీనారాయణ ఉన్నారు.

రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలి



నిజామాబాద్ రూరల్: రుణమాఫీ, రుణాల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని రూరల్ ఎంపీడీవో సుబ్రహ్మణ్యం బ్యాంక్ అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆయన వివిధ బ్యాంకుల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇటీవల రైతులకు రుణమాఫీ అయిన నేపథ్యంలో వారికి సకాలంతో క్రాఫ్ రుణాలు చెల్లించాలని తెలిపారు. అదేవిధంగా వివిధ వర్గాల వారికి లోన్లను సకాలంలో అందించాలన్నారు. లీడ్ బ్యాంక్ జిల్లా మెయిన్ బ్రాంచ్ మేనేజర్ అశోక్ చౌహాన్, ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్, ఎంపీవో ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

ఇందల్వాయి: రోడ్డు భద్రత నిబంధనలను ప్రతిఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ఎస్సై మనోజ్ తెలిపారు. మండలకేంద్రంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ద్విచక్రవాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, అలాగే కారు డ్రైవర్లు సీట్ బెల్టు ధరించాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులు శిక్షకు అర్హులవుతారని తెలిపారు. నిబంధనలు పాటించని వారికి జరిమానాలు విధిస్తామని తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

డిచ్‌పల్లి: మండలంలోని సుద్దపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ (వీడీసీ) ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుండ పోరాజ్, ప్రధాన కార్యదర్శిగా లకుంట్ల రమణాచారి, కార్యవర్గ సభ్యులుగా దుంపటి భూమయ్య, సాయిలు, సుబ్బన్న, వినోద్‌రెడ్డి, రమేష్, గంగాధర్, రాజన్న, సురేందర్‌గౌడ్, సాయికుమార్, దత్తు, సాగర్ ఎన్నికయ్యారు.

విఠలేశ్వర్‌నగర్ గోడు వినేదెవ్వరు?

- అధ్వానంగా రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థ
- ఇబ్బందుల్లో కాలనీవాసులు
- పట్టించుకోని అధికారులు

కార్పొరేషన్ రిపోర్ట్

నిజామాబాద్ రూరల్: నగర మున్సిపల్ పరిధిలోని ఒకటవ డివిజన్ విఠలేశ్వర నగర్ కాలనీ అధ్వానంగా మారింది. కనీస సౌకర్యాలైన రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమ గోడును ఎన్నిసార్లు విన్నవించిన ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

కాలనీలోని అంతర్గత రోడ్లు ఇప్పటికీ మట్టివే కావడంతో గుంతలు తేలాయి. వర్షాలు కురిస్తే గుంతల్లో నీరు చేరి, నీటికుంటలను తలపిస్తాయి. దీంతో వాహనదారులు, పాదచారులు గుంతల రోడ్లతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీ ఏర్పడ్డనాటినుంచి ఇప్పటికీ సీసీరోడ్లకు నోచుకోలేమని స్థానికులు పేర్కొంటున్నారు. వీధుల్లో వీధి దీపాలు లేకపోవడంతో రాత్రివేళ బయటకు వెళ్లాలంటే ప్రజలు జంకుతున్నారు. కాలనీలో సరైన డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇళ్లలోని మురుగునీరంతా ఖాళీ ప్రదేశాల్లో నిలిచిఉంటుంది. పలుచోట్ల రోడ్లపైనే మురుగునీరు పారుతుంది. ఈక్రమంలో పరిసరాలు అపరిశుభ్రంగా మారడంతోపాటు దుర్గంధం వెదజల్లుతోంది. ప్రస్తుతం వర్షకాలం నేపథ్యంలో పరిసరాల అపరిశుభ్రతతో వ్యాధులకు గురవుతున్నామని ప్రజలు అంటున్నారు. అధికారులెవరూ పట్టించుకోకపోవడంతో ఇటీవల కాలనీలో కాలనీవాసులే స్వచ్ఛందంగా డ్రెయినేజీ నిర్మాణం చేపట్టారు.



విఠలేశ్వర్‌నగర్ కాలనీలో బురదమయంగామారిన రోడ్డు



రోడ్డుపై నిలిచిన వర్షపునీటిలో ఇబ్బందులు పడుతున్న మహిళలు



దుర్గంధంగా మారిన పరిసరాలు



కాలనీలో ధర్నా నిర్వహిస్తున్న స్థానికులు (ఫైల్)

రోడ్లు చిత్తడి.. కాలనీవాసుల ధర్నా..

కాలనీలోనే ఓ రైస్‌మిల్ ఉండటంతో భారీ వాహనాలు లోడ్లతో రాకపోకలు సాగిస్తుంటాయి. కానీ కాలనీ రోడ్లన్నీ మట్టి రోడ్లు కావడంతో భారీ వాహనాల రాకపోకలతో చిత్తడిగా మారుతున్నాయి. దీంతో కాలనీలోకి భారీ వాహనాలు రావద్దంటూ ఇటీవల కాలనీవాసులు ధర్నా నిర్వహించారు. భారీ వాహనాల వల్ల కాలనీ రోడ్లు అధ్వానంగా మారాయని, నూతన రోడ్లు మంజూరు అయ్యేవరకు భారీ వాహనాలు రాకపోకలు నిషేధించాలని నినాదాలు చేశారు. రైస్‌మిల్ యజమాని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి..



విఠలేశ్వర నగర్‌లో కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బురదరోడ్లపై రాకపోకలు సాగించడానికి అవస్థలు పడుతన్నాం. ఇప్పటికై నా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలి.

–అంజన, విఠలేశ్వరనగర్‌కాలనీ

సమస్యలను పరిష్కరించాలి..



కాలనీలోని పరిసరాలు అధ్వానంగా మారాయి. మా ఇళ్లలోకి పాములు, విషపురుగులు వస్తున్నాయి. అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని జీవిస్తున్నాం. అధికారులు స్పందించి, కాలనీలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపాలి.

–రాము, విఠలేశ్వరనగర్‌కాలనీ

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటే

- రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి
- మోపాల్‌లో ట్రాక్టర్ ర్యాలీ

మోపాల్(నిజామాబాద్‌రూరల్): బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని, వారి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మూడో విడతలో రూ.2లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేయడంపై హర్షం వ్యక్తంచేస్తూ శుక్రవారం మోపాల్‌లో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి ఆధ్వర్యంలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. వరంగల్ డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్‌రెడ్డి రూ.2లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేశారని, అసాధ్యాన్ని సుసాధ్యం చేశారని తెలిపారు. సాంకేతికంగా ఏమైనా సమస్య ఉండి రుణమాఫీ కాని వారికి తప్పకుండా చేసి తీరుతామని, కలెక్టరేట్‌లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. రాబోయే 15ఏళ్లు కాంగ్రెస్సే అధికారంలో ఉంటుందన్నారు. పీసీసీ డెలిగేట్ బాడ్సి శేఖర్‌గౌడ్, మండల అధ్యక్షుడు ఎల్లోల్ల సాయిరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్లు చంద్రశేఖర్‌రెడ్డి, గోర్కంటి లింగం, సొసైటీ చైర్మన్లు మోహన్‌రెడ్డి, గంగారెడ్డి, ఫిషరీష్ చైర్మన్ శ్రీనివాస్, నాయకులు గంగాప్రసాద్, ప్రతాప్, సతీష్‌రెడ్డి, కొండూర్ రాజు, అనిల్‌రెడ్డి, జలంధర్, కన్నీరాం, రాములు, దిలావర్ హుస్సేన్, లింగం, సంతోష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





మోపాల్‌లో ట్రాక్టర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు.. మాధవ్‌నగర్‌లో మాట్లాడుతున్న భూపతిరెడ్డి

క్యాన్సర్‌పై అవగాహన అవసరం..

నిజామాబాద్‌రూరల్: ప్రమాదకరమైన క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మాధవ్‌నగర్‌లోని ఇందూర్ క్యాన్సర్ ఆస్పత్రి(బ్రిడ్జ్ గ్యాప్ ఆస్పత్రి)లో శుక్రవారం క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, వైద్యులు చిన్నబాబు సుంకాలతో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇలాంటి శిబిరాల ద్వారా ప్రజలకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. రూరల్ ఎమ్మెల్యేను తెలంగాణ ఆల్ పెన్షనర్స్ సంఘం నాయకులు సన్మానించారు. ఈవిల్ నారాయణ, శిర్ప హనుమాండ్లు, ప్రసాద్‌రావు, పురుషోత్తం, జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రతిమరాజ్ వైద్యులు శ్రీని అత్తిలి, బుద్దా శ్రీనివాస్, కిరణ్, సూరి పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయండి..

డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్ ఇస్లాంపుర కాలనీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కాలనీవాసులు కోరారు. వారు శుక్రవారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. నాయకులు శాదుల్లా, రామకృష్ణ, భూపతి, హమీద్ భాషా, అహమ్మద్ భాషా, ఇలియాస్ ఉన్నారు.

వాజ్‌పేయికి ఘన నివాళి



సుభాష్‌నగర్: నగరంలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం భారతరత్న, మాజీ ప్రధాని వాజ్‌పేయి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ.. దేశంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎదుగుదలకు వాజ్‌పేయి మూల కారకులన్నారు. నాయకులు, కార్పొరేటర్లు న్యాలం రాజు, లక్ష్మీనారాయణ, బద్దం కిషన్, నారాయణ యాదవ్, ఇప్పకాయల కిషోర్, భరత్ భూషణ్, దొంతుల రవి, శ్రీనివాస్, పంచరెడ్డి శ్రీధర్, గద్దం రాజు, సుక్క మధు, హరీష్‌రెడ్డి, గంగాధర్, రోషన్, ఆకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారోత్సవం

నిజామాబాద్‌నాగారం: నగరంలో శుక్రవారం పద్మశాలి సంఘం తర్పనెం.17 కార్యనిర్వాహక సభ్యుల ప్రమాణస్వీకారం నిర్వహించారు. సంఘ సలహాదారులు గజం ఎల్లప్ప సమక్షంలో సంఘం అధ్యక్షుడు బాస లింగం, ఉపాధ్యక్షులు గాలిపెల్లి పుండరీకం, ఉప్పరపెల్లి నాగరాజు ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే ప్రధాన కార్యదర్శి దుండిగల్ల శంకర్, సహాయ కార్యదర్శులుగా చిల్క వెంకటేశ్, నందాల శ్రీనివాస్, కోశాధికారి రాజం ప్రమాణ స్వీకారం చేశారు. హోల్‌సేల్ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కన్న శ్రీనివాస్, సంఘ పెద్దలు చిల్క నర్సయ్య, గాండ్ల పున్నయ్య, పాత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



సంక్షిప్తం

డ్యూరోఫ్లేప్ మ్యాట్రిస్‌పై 25శాతం రాయితీ

నిజామాబాద్‌రూరల్: డ్యూరో ఫ్లేప్ వివిధ రకాల మోడళ్ల మ్యాట్రిస్‌పై స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా 25 శాతం రాయితీ అందిస్తున్నట్లు తెలంగాణ రబ్బరైస్డ్ కాయర్ ఇండస్ట్రీస్ కంపెనీ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర కంపెనీల మ్యాట్రిస్ కన్న తక్కువ ధరతోపాటు మన్నిక కలిగి ఉంటాయని, దీంతోపాటు అదనంగా 25శాతం డిస్కౌంట్ కల్పిస్తున్నట్లు తెలిపారు. నగరంలోని వాసవి ఫర్నీచర్స్, తిరుపతి, సుజాత ఎంటర్‌ప్రైసెస్, హనేస్ట్ ఫర్నీచర్, ఇతర డీలర్ల వద్ద ఆఫర్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలి

సిరికొండ: గ్రామాల్లో ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరు కూడా ఎలాంటి విగ్రహాలు ఏర్పాటు చేయరాదని సిరికొండ ఎస్సై రామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైనా విగ్రహాలు పెట్టాలనుకుంటే సంబంధిత అధికారుల నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు.

మారయ్య గౌడ్‌ను కలిసిన నాయకులు

నిజామాబాద్‌అర్బన్: ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత మారయ్యగౌడ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం విద్యార్థి సంఘాల నాయకులు ఆయనను కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. నాయకులు రవి, జైపాల్ రవి ఉన్నారు.

ఎస్సీ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి

సిరికొండ: మండల కేంద్రంలో గల ఎస్సీ హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ ఆర్మూర్ డివిజన్ నాయకులు ఆశిష్ డిమాండ్ చేశారు. పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శుక్రవారం వారు హాస్టల్‌ను పరిశీలించారు. సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు. నాయకులు ప్రణీత్, రాజేష్, ప్రవీణ్, నిఖిల్, సాయి ఉన్నారు.

జక్రాన్‌పల్లి వీడీసీపై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్‌నాగారం: జక్రాన్‌పల్లి వీడీసీ తమపై దౌర్జన్యం చేస్తుందని, వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ రజకులు అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం వారు మాట్లాడారు. రజకులను గ్రామం నుంచి బహిష్కరించడం సరికాదన్నారు. గత నెలలో గ్రామ బహిష్కరణపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అధికారులు స్పందించి న్యాయం చేయలన్నారు. నరేష్, శంకర్, సురేష్, గంగమోహన్, పద్మ, భూషణ ఉన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ అందజేత



ఖలీల్‌వాడి: నగరంలోని శివాజీనగర్‌కు చెందిన మహేష్ గతంలో తన సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. పోలీసులకు అతడు ఫిర్యాదు చేయగా, శుక్రవారం పోలీసులు ఫోన్‌ను రికవరీ చేసి బాధితుడికి అందజేశారు. పోలీసు సిబ్బంది యాసిర్ ఆరాఫత్ తదితరులు ఉన్నారు.

సమాచారం..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సుభాష్‌నగర్: నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం కరెంట్ సరఫరాలో అంతరాయం ఉండనున్నట్లు టౌన్-1, 2, 3 ఏడీఈలు ఆర్ చంద్రశేఖర్, తోట రాజశేఖర్, వీరేశం ఒక ప్రకటనలో తెలిపారు. పవర్ హౌజ్, తిలక్ గార్డెన్, దుబ్బ, మిర్చి కంపౌండ్, వినాయక్ నగర్, బోర్గాం(పి), ముబారక్‌నగర్, సుభాష్‌నగర్, అర్సపల్లి, న్యూ హౌజింగ్ బోర్డు, గూపన్‌పల్లి పరిధిలో ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు కరెంట్ కోత ఉండనున్నట్లు తెలిపారు.

18న మట్టిస్నానం

నిజామాబాద్‌రూరల్: సుభాష్‌నగర్‌లోని స్విమ్మింగ్ పూల్ ఆవరణలో ఈనెల 18న మట్టిస్నానం నిర్వహించనున్నట్లు యోగాచార్యులు సిద్ధి రాములు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రకృతి ప్రియులు, యోగా ఆసనాలు చేసే వ్యక్తులతోపాటు సామాన్య ప్రజలు హాజరుకావాలని ఆయన కోరారు.

ఆలయానికి గంట వితరణ

నిజామాబాద్‌రూరల్: నగరంలోని రైల్వేస్టేషన్‌లో గల ముత్యాలమ్మ గుడికి శుక్రవారం బీజేపీ నాయకుడు న్యాలం మధు గంటను వితరణ చేశారు. అంతకుముందు ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ పెద్దలు పురుషోత్తం, బాలకిషన్, అరున్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి బంద్ విజయవంతం



డిచ్‌పల్లిలో షోరూంలను బంద్ చేయిస్తున్న నాయకులు

డిచ్‌పల్లి: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా శుక్రవారం విశ్వహిందూ పరిషత్, బీజేవైఎం ఆధ్వర్యంలో చేపట్టిన డిచ్‌పల్లి బంద్ విజయవంతమైంది. మండల కేంద్రంతోపాటు ధర్మారం, బర్ధిపూర్ శివారులోని షోరూంలను, దుకాణాలు, పాఠశాలలను వీహెచ్‌పీ, బీజేవైఎం, బజరంగ్ దళ్, హిందూ సంఘాల నాయకులు మూసివేయించారు. అలాగే డిచ్‌పల్లి ఖిల్లా, సుద్దపల్లి తదితర గ్రామాల్లోనూ బంద్ పాటించారు.

ఇందల్వాయి మండల కేంద్రంలో..



ఇందల్వాయిలో మూసిఉంచిన దుకాణాలు

ఇందల్వాయి: హిందూ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఇందల్వాయి మండల కేంద్రంలో శుక్రవారం బంద్ విజయవంతమైంది. వ్యాపార సముదాయాలు, దుకాణాలు విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి.

నేటి చిత్రం..



పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్

నగరంలోని పులాంగ్ చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయడం లేదు. దీంతో చౌరస్తా వద్ద వాహనదారులు ఇష్టారీతిన వాహనాలను నడుపుతున్నారు. ఒకేసారి నలువైపుల నుంచి వాహనాలు రావడంతో ప్రమాదాలు సైతం జరుగుతున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సిగ్నల్స్‌కు మరమ్మతులు చేపట్టాలని నగరవాసులు కోరుతున్నారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

ఆధ్యాత్మికం

వైభవంగా వరలక్ష్మి వ్రతం





నగరంలో ప్రత్యేక అలంకరణలో అమ్మవారి విగ్రహాలు



నగరంలోని లక్ష్మీగణపతి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



కన్యకాపరమేశ్వరి ఆలయంలో..





ధర్పల్లిలో..

ధర్పల్లి/మోపాల్/నిజామాబాద్ రూరల్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో శుక్రవారం వరలక్ష్మి వ్రతాలను మహిళలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. నగరంతోపాటు ఆయా మండలాలు, గ్రామాల్లోని ఆలయాలకు మహిళలు వేకువజామునే వెళ్లి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఇళ్లలో అమ్మవార్ల చిత్రపటం, విగ్రహం ఏర్పాటు చేసుకొని, ప్రత్యేకంగా అలంకరించారు. వ్రతం ఆచరించి, అమ్మవారిని పూజించా రు. ప్రత్యేక నైవేద్యాలు, పూలు, పండ్లు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. పలు ఆలయాల్లో ఆల య కమిటీల ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.



కన్యకాపరమేశ్వరి ఆలయంలో సామూహిక పూజలు నిర్వహిస్తున్న మహిళలు

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ



సిరికొండ: మండలంలోని కొండూర్ గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఎంపీడీవో, గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి తారాచంద్ తనిఖీ చేశారు. కేంద్రంలో రికార్డులను ఆయన పరిశీలించి, చిన్నారులు, గర్భిణులు, బాలింతల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్సుడ్	140
	(కిలోకు)	లైవ్	100
స్కిన్‌లెస్	180	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	73,200	వెండి (కిలో)	86,800
22 క్యారెట్స్	67,525		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	35	50
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	30	60	దోసకాయ	20	40
దొండకాయ	30	60	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	40	60	గోబిగడ్డ	25	50
కాకరకాయ	40	60	గోబిపువ్వు	40	60
వంకాయ	40	60	బీట్‌రూట్	30	50
పాలకూర	50	70	కరివేపాకు	50	70
మెంతికూర	50	80	చామగడ్డ	50	70
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	40	60
పుదీనా	70	90	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	70			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	డబుల్ ఇస్మార్ట్(తెలుగు)-10.25, 4.30,10.35; మిస్టర్ బచ్చన్(తెలుగు)-1.30,7.35
స్క్రీన్-2	స్త్రీ-2(హిందీ)- 10.30; తంగలాన్(తెలుగు)-1.30,7.35; ఆయ్(తెలుగు)-4.35,10.35
స్క్రీన్-3	మిస్టర్ బచ్చన్(తెలుగు)- 10.20,10.40; డబుల్ ఇస్మార్ట్ (తెలుగు)-1.25,7.30; స్త్రీ-2(హిందీ)- 4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	డబుల్ ఇస్మార్ట్(తెలుగు)-9.00,7.05; మిస్టర్ బచ్చన్(తెలుగు)-12.25,10.30; స్త్రీ-2(హిందీ)-3.50
స్క్రీన్-2	మిస్టర్ బచ్చన్(తెలుగు)-9.10,7.15; డబుల్ ఇస్మార్ట్(తెలుగు)-12.35,10.40; కమిటీ కుర్రోళ్ళు(తెలుగు)- 4.00
స్క్రీన్-3	స్త్రీ-2(హిందీ)-9.50,1.05,10.40; ఖేల్ ఖేల్ మెయిన్(హిందీ)- 4.20; తంగలాన్(తెలుగు)-7.20
స్క్రీన్-4	తంగలాన్(తెలుగు)-9.30, 12.50,4.10; ఆయ్(తెలుగు)-7.30; వేదా(హిందీ)- 10.35
దేవి	కమిటీ కుర్రోళ్ళు - 11.15 , 2.15; ఆయ్ (తెలుగు)-6.15,9.15
నటరాజ్	స్త్రీ-2(హిందీ)
విజయ్	మిస్టర్ బచ్చన్(తెలుగు)
లలితామహల్	డబుల్ఇస్మార్ట్(తెలుగు)